దూరంలో వుంది' చూశాడు. అక్కడికి ఫర్లాంగు దూరంలో బావి వుంది. తొంగి చూస్తే నీళ్ళు చాలా లోతుగా కనబడ్డాయి. అక్కడి నుంచి తిరిగి వస్తూ ఆలోచించాడు. అందరికీ కాలకృత్యాలు తీర్చుకోవడానికి, తాగడానికి, వంటలకు మూడు నాలుగు కడవల నీళ్ళు కావాలి. తమ దగ్గర తాడు లేదు. బొక్కెన లేదు ఎలాగ?

ఆలోచిస్తూ ఆ బావి దగ్గరే రాతి మీద కూర్చున్నాడు కొమరయ్య.

ఒక అరగంట తేడాతో అందరూ నిద్రలు లేచారు. చాపలు చుట్టి చెట్టుపక్కన పెట్టారు. ఒకరిద్దరు చిన్న పిల్లలు పడుకున్న చాప మాత్రం వుంచి వాళ్ళకు బట్టలు సరిగా కప్పారు. అందరూ "ఏటిసేద్దాం? ఏటిసేద్దాం? నీళ్ళబొట్టు కావాలి" అనుకుంటూ మధనపడుతున్నారు.

"మన కొమరయ్యేడీ?"

"చుట్టుపక్కల నీళ్ళకోసం ఎళ్ళుంటాడు."

"బావి చూడబోయిండేమో?"

"ఆడు మనకు పెద్ద. మన కోసమే కష్టపడతడు"

కొమరయ్య బావి దగ్గరకి ఎవరు వస్తారా అని ఎదురుచూస్తున్నాడు. కొంతసేపటికి కావడిలో రెండు కుండలు పెట్టుకుని నీళ్ళు తోడడానికి ఒక బుంగ, తాడు తీసుకుని ఇద్దరు మనుషులు వచ్చారు.

వాళ్ళను చూడగానే కొమరయ్య దిగ్గున లేచాడు.




"నేను వట్టిగనే కూసున్న. బుంగతో బావిలో నుంచి నేను నీళ్ళు తోడిపోస్త."

"మేము నీళ్ళు లాక్కుంటము. నీ వెవరు?"

"మేము ఓ పాతిక మందిమి, ఓ ఆడ రోడ్డు ఏసి వస్తుండాము. ఆ సింత సెట్టుకాడ మా వోళ్ళున్నరు" వాళ్ళ చేతిలో నుంచి తాడు, బుంగ తీసుకుని నీళ్ళు తోడిపోశాడు. వాళ్ళు కావడి లెత్తుకుంటుండగా "మళ్ళొస్తరా?" అడిగాడు.

"ఇట్లా పదిసార్లు తిరగాల్ని, మేమే గాదు ఈ ఊరందరికీ ఇదే బావి. అందరు వొస్తరు".

"మీరు వచ్చేదరక ఈ బుంగతో మేము నీళ్ళు తోడుకోమా? మీరొచ్చినంత మళ్ళీ నేనే నీళ్ళు లాగిస్త."

ఇద్దరూ కొంతసేపు నిలబడిపోయారు. వాళ్ళ ముఖాలలో భయం, సందేహం కొంతసేపు దోబూచులాడాయి. సందేహం వీడక ఒకడు అక్కడ వుండి, ఒకడు మాత్రమే వెళ్ళాడు.

అంతలో కొమరయ్య వాళ్ళ గుంపుకు వినబడేటట్టు కూతలేశాడు. మగవాళ్ళు పరుగు పరుగున వచ్చారు. కొమరయ్య నీళ్ళు తోడిపోస్తే వాళ్ళు ముఖాలు కడిగి చెట్టు దగ్గరకెళ్ళి తమ గంపలలోనుంచి ముంతలు, దాకలు, రెండు కడవలు తెచ్చి నీళ్ళు నింపి తీసుకెళ్ళారు.

అలా బావి దగ్గర కొచ్చినవాళ్ళకు నీళ్ల తోడిపోస్తూ "అన్నా, ఈ ఊళ్ళో ఉప్పరి పనులేవయినా దొరుకుతయా?" అడిగాడు.

"అడిగి తెలుసుకోవాలి."

"దారి సూపిస్తే నే బోతా."

"నా యెంట రా."

ఆ గ్రామానికి ఒక పెద్ద రెండు సందులు దాటిన తరువాత ఒక పెద్ద పెంకుటింట్లో వుంటున్నాడు. ఆయనకు ఇంటినిండా సంతానముంటుంది. కొమ

# 'మౌలిక విలువలు సాహిత్యంలో ముఖ్యం'



* మీరు ఎప్పటి నుంచి రచనా వ్యాసంగాన్ని మొదలు పెట్టారు?

జవాబు: 1943-44 నుంచీ ప్రారంభించాను కానీ ప్రచురించలేదు. దానికి కారణం నేను చదివిన రచనల్లాగా అవి వుండకపోవటమే. కనుక మళ్ళీ వాటిని తిరిగి తిరిగి వ్రాస్తూ, దిద్దుతూ మూడు, నాలుగు సంవత్సరాలు గడిపి, రేడియోలో ప్రసారమైన తరువాత భారతి వంటి పత్రికలకు ఇచ్చాను.

* అప్పట్లో మీరు రచనలు చేసే తొలి రోజుల్లో సాహిత్య రంగంలో వున్న రచయిత్రులు ఎవరు? వారి ప్రభావం మీ మీద వుందా?

జవాబు: నేను వచన రచనలే చేశాను. అటువంటి వచన రచనలు చేసేవారు బహు తక్కువగా వుండేవారు. వారిలో కనుపర్తి వరలక్ష్మమ్మ గారు ఒకరు. ఎవరి ప్రభావం నా మీద లేదు.

* ఆధునిక స్త్రీకి (అంటే నేటి యువతరం) వున్న స్వేచ్ఛ రచయిత్రిగా మీకు లభించిందా?

జవాబు: నేను ఇంట్లోనే వుండి అనేక ఇంగ్లీషు, తెలుగు పుస్తకాలు ఎక్కువగా చదువుతూ అలా వ్రాయాలి అన్న కుతూహలంతో వ్రాయటం మొదలుపెట్టాను. నాకు ఆటంకాలు కలుగలేదు. అందుకు మావారు ఎంతో సహకారం ఇచ్చారు. మంచి పుస్తకాలు తెచ్చి ఇవ్వడం, లైబ్రరీలకు తీసుకువెళ్ళడం, సాహిత్య సభలకు తీసుకు వెళ్ళడం ద్వారా ఆయన సహకారం లభించేది.

* మీ మొదటి రచన ఏది?


జవాబు: నాకు ప్రకటించబడిన మొదటిరచన అంటూ లేదు. దక్కన్ రేడియోలో ప్రోగ్రామ్ వచ్చినప్పుడు,ఆ వ్యవధికి తగినట్లు అంతకు ముందు నేను వ్రాసి పెట్టుకున్న నా రచనల్లోంచి ఏదో ఒకటి తీసి కాపీ చేసి ప్రసారం చేసుకొన్నాను. అలా ప్రసారం అయిన నా మొట్టమొదటి కథ 'పితృహృదయం'. దాదాపు 1966 ఆ ప్రాంతంలోనని నాకు గుర్తు. తరువాత అదే కథని భారతిలో ప్రచురించడం జరిగింది.

* మీరు సుమారు ఎన్ని కథలు వ్రాశారు?

జవాబు: నేను 150, 170 వరకు వ్రాశాను. ఆ రాసిలోని వాసి గలిగిన వంద కథలు ఏరి "స్వర్ణ కమలం"గా 1982లో సంకలనం చేయడం జరిగింది.

* మీ ఇతర రచనలు ఏమిటి?

జవాబు: వ్యాస సంకలనాలు ఐదు. 15 వరకు నవలలు, బాల సాహిత్యంలో జీవిత చరిత్రలు, కథలు, నాటికలు, రేడియో నాటికలు, బాలల కోసం నాటికలు వ్రాశాను. 7 సంవత్సరాలపాటు ఆంధ్ర సచిత్ర వారపత్రికలో వనితాలోకం శీర్షికను నిర్వహించాను. 9 సం. కృష్ణా పత్రికలో 'ఇయంగేహే లక్ష్మీః' శీర్షికను నిర్వహించాను. ఈ 16 సంవత్సరాల పాటు వివిధ విషయాలపై వ్రాసిన వ్యాసాలు, అవి పైన చెప్పిన ఐదు సంపుటాలుగా వెలువడ్డాయి.



రయ్య వెళ్ళగానే ఇంటి యజమాని అప్పుడే స్నానం చేసి వీధి అరుగుమీద కూర్చుని వున్నాడు.

చేతులు కట్టుకుని ఎదురుగా నిలబడ్డ కొమరయ్యను "నీదీ ఊరు కానట్టుంది. ఎక్కడి నుంచి వచ్చావు?" అడిగాడాయన.

"ఉప్పరి పని చేస్తం దొర. పనులుంటాయేమో అరుసుకుందామని వచ్చినం. మేం పాతికమందిమి రాత్రి వచ్చినం" అన్నాడు కొమరయ్య వినయంతో.

"కూలీకి ఇంత దూరం వచ్చారా?"

"అవు దొర. మొన్నటిదనుక రోడ్డు ఏసినం. అది అయింది."

కొంతసేపాలోచించాడు ఆయన. "నేను రెండు పెంకిటిళ్ళు కట్టాలనుకుంటున్నాను. ఇటు రెండు గదులూ, అటు రెండు గదులూ, మధ్య పెద్ద సావిడి, ముందువైపు వసారా, వెనుకవైపు ఒక వసారా- అందులోనే భోజనాలు వంట యిల్లూ అడ్డ గోడలతో అమర్చాలి. ఈ రెండిళ్లకూ ఇటికెలక్కర్లేదు. గడలతో పెండె కట్టి మట్టి ముద్దలతో గోడలు పూయాలి. మధ్యలో రెండు స్థంభాలు పాతి నిలువుగా రెండు కడ్డీలు వేసి తడకలు వెయ్యాలి. దాని మీద పెంకు కప్పాలి. దర్వాజాలు చేయించి పెట్టాను. మీరు ఎన్నాళ్ల కడతారు? కూలి ఎంత?"

కొమరయ్య ముందుకు వచ్చాడు. "మేం ఆడా మగా




కలసి పాతికమందిమి వుండాము. రోజు కూలి సేసు కోండి. ఆడ కూలీకి ఎనిమిది రూపాయిలు, మగ కూలీకి పన్నెండు. పని అయినంక ఇనాంలు ఇయ్యండి."

"అబ్బో! చాలా చెప్పావు."

"మీ మాట సెప్పండి."

"ఈ ఉరి ధరలు అంత లేవు. మగవాడికి ఆరు, ఆడదానికి నాలుగు. ఆఖరు మాట కూడా ఇదే."

కొమరయ్య "ఆలోచన సేసి సెప్ప బాబయ్యా" అంటూ వెనక్కు తిరిగాడు. అతడు ఊరి బావి దగ్గరకొచ్చి నీళ్లల్లోకి చూశాడు. చాలా లోతుంది బావి. "మట్టి కలపడానికి చాలా నీళ్ల తోడి పొయ్యాల. కూలి తక్కువ ఇస్తనంటడు" అనుకుంటూ చెట్టు కింద వాళ్లను కలిసాడు. అడవొచ్చేసరికి ఆడ కూలీలు రొట్టెలు చేశారు. కొమరయ్య రాగానే అందరూ రొట్టె తినడానికి కూర్చున్నారు.

"ఈ ఊళ్ళో పని దొరికితే వుందామా?" అడిగాడు కొమరయ్య.

"ఏం పని? ఎన్ని దినాలు? ఎంత కూలి?" నలుగురయిదుగురు ఒక్కసారే తింటున్న రొట్టెను వదిలిపెట్టి ముఖాలు పైకెత్తారు.

"పెండె కట్టిన మట్టిళ్ళు రెండు కట్టాలంట ఈ ఊరి పెద్దకు. రెండు నెలలకు పైగా వుండాలె."

"కూలి ఏమిస్తడు?"

"ఆడ కూలీకి నాలుగు, మగ కూలీకి ఆరు కంటె ఇవ్వనన్నడు."

"అదయిన మంచిదె కద? మన మిప్పుడెక్కడికి పోవాలె? ఎవరిస్తరు పని?"

* ఇంకా ఏమైనా వున్నాయా?

జవాబు: విశాలాంధ్ర ఏర్పడినప్పుడు రాయలసీమ కోస్తా జిల్లాలు తెలంగాణా ఏకమైనప్పుడు వీరందరికీ భావ సమైక్యత లేక ఒకరినొకరు కించపరచుకొనే సందర్భంలో నేను తెలంగాణా కోడలిగా తెలంగాణాలో విద్యా, వైజ్ఞానిక, సాంఘిక, రాజకీయ, సాంస్కృతికంగా తెలంగాణాను జాగృతం చేసిన పది మంది జీవిత సంగ్రహాలను 'తేజోమూర్తులు' పేరిట చిత్రించాను. బాల సాహిత్యంలో ఇందిరా ప్రియదర్శిని జీవిత చరిత్ర రచించాను. నేషనల్ బుక్ ట్రస్ట్ వారి కోరికపై 'యు అండ్ యువర్. ఫుడ్'ను మీరు- మీ ఆహారంగానూ 'స్టోరీ ఆఫ్ మహాత్మాగాంధిని' గాంధీజీ జీవిత చరిత్రగాను అనువదించాను.

* అప్పటికీ, ఇప్పటికీ మీ సాహిత్య దృక్పథంలో మార్పు ఏమైనా కలిగిందా?

జవాబు: వాస్తవికతలో, సాంఘిక స్పృహ ఉన్నప్పటికీ, మౌలికమైన సిద్ధాంతాలలో మార్పు లేదు.

* తర్వాత మీ అయిడియాలజీ గురించి చెప్పండి?

జవాబు: స్త్రీకి స్వాతంత్ర్యం అవసరమే కాని బాధ్యతను కూడా గుర్తుంచుకోవాలి. స్వాతంత్ర్యం అనేది ఒకరు ఇచ్చేది, యాచిస్తే వచ్చేది కాదు. కష్టపడి సాధించాలి. ఇవే నా రచనలలో ప్రతిఫలించేవి. అదీగాక నాకు స్త్రీ పురుషుల భావ సమైక్యత మీద నమ్మకం వుంది. స్త్రీ పురుషులు విడివిడి వ్యక్తులు కారు. ఒకటే యూనిట్ అని నా నమ్మకం. ఇద్దరూ కలిసే అభ్యుదయం సాధించాలి. ఒకరి పరువు ప్రతిష్టలకు మరొకరు బాధ్యత వహించాలి. ఈ సిద్ధాంతం అప్పుడూ, ఇప్పుడూ కూడా వర్తిస్తుంది.

* స్త్రీలు కేవలం వంట ఇంటి సాహిత్యాన్ని మాత్రమే సృష్టించారనీ, శాశ్వత విలువలున్న సాహిత్యాన్ని సృష్టించలేదని అపవాదు వుంది. నిజమేనా?

జవాబు: అది అందరిపట్ల నిజం కాదండీ. కొందరు శాశ్వత విలువలు కలిగినవి కూడా రచించారు. అంతేకాక విప్లవ రచనలు చేసినవారు కూడా వున్నారు.

**శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవితో**

**సి. సుజాత చేసిన ఇంటర్వ్యూ ఇది.**

* సెక్స్, హారర్ రచనలు స్త్రీలు చేయడం చూస్తున్నాం? మీరు ఏమంటారు?

జవాబు: చేస్తున్నమాట నిజమే. వారి వారి అభిరుచులను బట్టి వాళ్ళు వ్రాస్తున్నారు. అది ఆరోగ్యకరం కాదని నా అభిప్రాయం.

* మీరు కవిత్వం జోలికి పోకుండా వచన రచనే ఎందుకు ఎంచుకున్నారు?

జవాబు: విషయమైన విద్య, విషయంలో వైవిధ్యం, వచన రచనలోనే సాధ్యపడుతుందని భావించడం వల్ల వచన రచనను ఎన్నుకున్నాను.

* మీరు సాహిత్య సృష్టి కాక సాంఘిక సేవ ఏమైనా చేశారా?

జవాబు: చేశాను. 1935లో స్నేహితురాలు శ్రీమతి యల్లాప్రగడ సీతాకుమారి గారితో కలసి హైద్రాబాద్‌లో మధ్య తరగతి స్త్రీలతో కలసి ఆంధ్రా యువతి మండలిని స్థాపించాను. 15 సంవత్సరాలు సెక్రటరీగా, రెండు సంవత్సరాలు ఉపాధ్యక్షురాలిగా పనిచేశాను. విశాలాంధ్ర అవతరణం తర్వాత హోమ్ మినిష్టర్ గారి సహకారంతో మూడు సంవత్సరాలు 'జైల్ విజిటర్'గా వున్నాను.

* మీరు ఏమైనా బహుమతులు పొందారా?

జవాబు: 1964లో 'గృహలక్ష్మి స్వర్ణ కంకణం' బహూకరించబడింది. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ఫిల్మ్ ఎవార్డ్ సంఘాల్లో సభ్యురాలుగా వున్నాను. 1958 నుండి 1966 వరకు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో నామినేటెడ్ మెంబర్‌గా వున్నాను. 1974లో రాష్ట్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. 1974లో బాల సాహిత్య రచనకు 'బాల బంధు' అవార్డు వచ్చింది. 1982-83లో నా నూరు కథల సంపుటి 'స్వర్ణ కమలాల'కు ఒకేసారి కేంద్ర, రాష్ట్ర సాహిత్య అకాడమీ అవార్డులు లభించాయి.

* యువ రచయిత్రులకు మీ సందేశం ఏమిటి?

జవాబు: భావ దారిద్ర్యం లేకుండా రచనల కంటే గ్రంథ పఠనం చేయాలని నా హితవు.

**- సి. సుజాత**

